భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL



# జన విజ్ఞాన టాలెంట్ టెస్ట్ లో సూది రెడ్డి విద్యార్థులు ప్రభంజనం



భారత్ సమాచార్, భద్రాద్రి జిల్లా: జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో దుమ్ముగూడెం జిల్లా పరిషత్ హై స్కూల్ లో జరిగిన మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో సూది రెడ్డి నాగిరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నర్సాపురం పాఠశాల నుండి ఇంగ్లీష్ మీడియం, తెలుగు మీడియం విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ఇంగ్లీష్ మీడియం నుంచి సోయం సానియా, రాచకొండ మహిత, పూజారి దేవి ప్రియ, తెలుగు మీడియం నుండి పెనుగొండ రక్షిత, కొమరం ప్రశాంత్, పొడిశెట్టి కార్తీక్ ఎంపికయ్యారు. విద్యార్థులు దుమ్ముగూడెం మండలం తరపున నవంబర్ 28న కొత్తగూడెంలో జరిగే జిల్లాస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో పాల్గొంటారు. ఎంపిక కాబడిన ఈ విద్యార్థులను మండల విద్యాశాఖ అధికారి సమ్మయ్య, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నర్సాపురం ప్రధానోపాధ్యాయులు బెక్కంటి శ్రీనివాసరావు చేతులు మీదుగా ప్రశంస పత్రాలు విద్యార్థులు అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ విజయానికి కారుకులైన పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు.

© 2025 Bharath Samachar